## ఒకే కాన్పులో నలుగురు బిడ్డలు

మేడ్చల్ రూరల్, జనవరి 25: ఒకే కాన్పులో నలుగురు బిడ్డలకు ఓ తల్లి జన్మనిచ్చింది. మేడ్చల్ మండల పరిధి ఘన్‌పూర్ గ్రామ శివారులోని మెడిసిటి దవాఖానలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం తండాకు చెందిన సులోచన (22)కు మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌కు చెందిన అనిల్‌కుమార్‌తో వివాహం జరిగింది. ప్రస్తుతం వారు నగరంలోని జగద్గిరిగుట్టలో నివాసముంటున్నారు. ఆమె గర్భం దాల్చడంతో తల్లిగారి ఊరికి దగ్గరగా ఉన్న మెడిసిటి దవాఖానలో వైద్యం చేయించుకుంటున్నది. ఈ క్రమంలో ఏడు నెలల గర్భిణితో ఉన్న ఆమె గురువారం ఉదయం దవాఖానకు వెళ్లగా సమస్య ఉండడంతో ఆమెకు మధ్యాహ్నం గైనకాలజిస్ట్ కల్పన సాధారణ డెలివరీ చేశారు. ఈ కాన్పులో ఆమెకు ఇద్దరు మగ పిల్లలు, ఇద్దరు ఆడ బిడ్డలకు జన్మించారు. బిడ్డల బరువు తక్కువగా ఉండటంతో వెంటనే వారిని నిలోఫర్ దవాఖానకు తరలించారు. తల్లి, పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

శామీర్‌పేట, జనవరి 25: మహావీర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో అలియాబాద్ జడ్పీహెచ్‌ఎస్ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మాజీ వైస్ ఎంపీపీ హృదయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



శామీర్‌పేట: ఉద్దెమర్రి పంచాయతీ భవనాన్ని ప్రారంభించి సర్పంచ్ అనురాధ రవీందర్‌రెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, గ్రామ పెద్దలు



కీసర: యాద్గార్‌పల్లిలో నూతన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

# గ్రామాల అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే..

- ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం
- మళ్లీ బీఆర్‌ఎస్‌నే ప్రజలు కోరుకుంటున్నారు
- పలు గ్రామాల్లో నూతన జీపీ భవనాలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి
- సర్పంచ్‌లకు ఎమ్మెల్యే అభినందనలు

కీసర/శామీర్‌పేట/మేడ్చల్ రూరల్, జనవరి 25: రాష్ట్రంలోని గ్రామాలు మాజీ సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి చెంది నేడు ఆదర్శంగా నిలిచాయని ఆ ఘనత కేసీఆర్‌దేనని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం, లింగాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించి, లింగాపూర్, బర్మాజిగూడ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అదేవిధంగా శామీర్‌పేట మండలం మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయం, దుకాణ సముదాయాలను, కీసర మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో నూతన జీపీ భవనాన్ని ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయం, వాటర్ ప్లాంట్, దుకాణ సముదాయలకు సహకరించిన దాతలను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో డంపింగ్ యార్డు, వైకుంఠధామం, హరితహారం నర్సరి, క్రీడా మైదానం,ఇంటింటికీ తాగునీరు అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. నియోజకవర్గంలోని 61 గ్రామాల్లో సొంత డబ్బులతో సీసీ రోడ్లు వేయించానన్నారు. గ్రామాలభివృద్ధికి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ఒక విజన్ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలు అమలు కావడం చాలా కష్టంగానే కనిపిస్తుందన్నారు. వచ్చే ఆరు నెలల్లో కాంగ్రెస్ పాలన విఫలం కావడం ఖాయమన్నారు. ప్రజలంతా మళ్లీ బీఆర్‌ఎస్ వైపు మొగ్గు చూపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శైలజా విజయనంద రెడ్డి, ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, సర్పంచ్‌లు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనంద రెడ్డి, వైస్‌ఎంపీపీ వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ శైలజా హరినాథ్, సర్పంచులు లక్ష్మీ సంజీవ, శ్యామలా ప్రభాకర్‌రెడ్డి, గణేశ్, పీఏసీఎస్ చైర్మన్‌లు సురేశ్‌రెడ్డి, రణదీప్‌రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహ, ఎంపీడీవో పద్మావతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, భాగ్యరెడ్డి, సంజీవ పాల్గొన్నారు. శామీర్‌పేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ హారిక, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ అనురాధ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ సుగుణ, పీసీసీ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కీసరలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ ఇందిర లక్ష్మీనారాయణ, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్, యాద్గార్‌పల్లి సర్పంచ్ రాజుముదిరాజ్, ఎంపీటీసీ వెంకటేశ్, బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.

## దళితుల ఆర్థిక అభివృద్ధికి సహకారం అందిస్తా..

ఘట్‌కేసర్ రూరల్, జనవరి25: దళితుల ఆర్థిక అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల పరిధి అవుషాపూర్‌లో వైఎస్ రెడ్డి ట్రస్టు, సర్పంచ్ ఏనుగు కావేరి రెడ్డి ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన దళిత డప్పు కళాకారులకు టీ షర్ట్‌లు, డప్పులు, డోలును అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, నాయకులు మశ్చేందర్ రెడ్డి, సాయిలు, దళిత కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణులకు పండ్లు పంపిణీ

రామంతాపూర్, జనవరి 25: ఉప్పల్ హరిజన బస్తీలో అంగన్వాడీ కేంద్రంలో గురువారం గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు పలుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా లీడర్ శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్ శోభారాణి, ఆయా వెంకటమ్మ, శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ మ్యాచ్‌ను తిలకించిన ఎమ్మెల్యేలు

ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో గురువారం ప్రారంభమైన ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌ను ఉప్పల్, మల్కాజిగిరి ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, నాయకులు సాయిజెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు తిలకించారు. – రామంతాపూర్/మల్కాజిగిరి, జనవరి 25



ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ పావనీరెడ్డి

## కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే బండారి

చర్లపల్లి, జనవరి 25: నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్, శ్రీనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కొరుతూ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డితో కలిసి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బాల్‌నర్సింహ వంశరాజు, ఉపాధ్యక్షుడు రంగరాజు, కార్యదర్శి వరప్రసాద్, కమిటీ సభ్యులు ఎస్‌ఎం.ప్రసాద్, గణేశ్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నాగిరెడ్డి కాలనీ అధికారులతో కలిసి ఆమె పర్యటించి నీటి సమస్యలు తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా లీకేజీలకు మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈ లక్ష్మి, వాటర్ వర్క్స్ మేనేజర్ రమేశ్, వర్క్ఇన్‌స్పెక్టర్ సతీశ్, రామరావు, మల్లేశ్, వీఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు. – మల్కాజిగిరి, జనవరి 25

## ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ నియామకం

ఘట్‌కేసర్, జనవరి25: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి టి.వజ్రేశ్‌యాదవ్ గురువారం నియమించారు. కమిటీ ప్రెసిడెంట్ ఎం.ముత్యాలు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సీహెచ్ మహేందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు కె.నాగరాజు, బొక్క ప్రభాకర్ రెడ్డి, ఎస్‌కే వజీద్, జనరల్ సెక్రటరీ బి.రాధాకృష్ణ, ట్రెజరర్ పి.సుదర్శన్, జాయింట్ సెక్రటరీలు ఎం.సత్తిరెడ్డి, టి.రాజు, ఇ.శ్రీనివాస్, ఎం.మహేశ్, ఎస్.శ్రీనివాస్, టి.హరీశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు టి.మల్లేశ్, ఎస్.భానుగౌడ్, ఎస్‌కె జమీర్, కె.బాబురావు, ఎస్.ప్రసాద్, అడ్వయిజర్లు కె.రాంరెడ్డి, కె.ఆంజనేయులు, కె.బాల్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్, అబ్రహంరాజు, జి.సంజీవ రెడ్డి, ఎంఏ రహమాన్, వీరితోపాటుగా మున్సిపాలిటీ బి.సి సెల్ ప్రెసిడెంట్ వీరేందర్ యాదవ్, ఎస్సీసెల్ ప్రెసిడెంట్ ఎం.శ్రీనివాస్, మైనారిటీ ప్రెసిడెంట్ ఫారూఖ్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా కె.సురేశ్‌ను నియమించారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

జవహర్‌నగర్, జనవరి 25: విద్యుత్ ట్రాన్స్‌ఫారమ్ వద్ద మరమ్మతులు చేస్తున్న వ్యక్తికి విద్యుత్ షాక్ తగలడంతో గాయాలైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... యాప్రాల్‌లోని సాయిఎన్‌క్లేవ్‌లోని ఓ అపార్ట్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద బాలాజీనగర్‌కు చెందిన ప్రఫుల్ నాయక్ మరమ్మతులు చేస్తున్నాడు. అదే క్రమంలో ఒక్కసారిగా కరెంట్ షాక్ తగిలింది. దీంతో అతనికి గాయాలు కావడంతో వెంటనే స్థానిక దవాఖానకు తరలించారు. బాధితుడి కుటుంబీకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## సకాలంలో మహిళలు రుణాలు చెల్లించాలి

మల్లాపూర్, జనవరి 25: మల్లాపూర్ డివిజన్ కౌండిన్య భవన్‌లో గురువారం జరిగిన మహిళా సమాఖ్య సంఘాల సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై ప్రసంగించారు. మహిళలు తాము తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తే సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ ముకుంద్, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, సాయిజెన్ శేఖర్, ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్, ప్రెసిడెంట్ ఊర్మిళ, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ పాల్గొన్నారు.




## 'యూనివర్సిటీ భూములు' హైకోర్టుకు ఇవ్వొద్దు

చర్లపల్లి, జనవరి 25: హైకోర్టు కోసం అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం కేటాయించడం సరికాదని ఎస్‌ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ ఎస్‌ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ మండల నాయకులు అరుణ్, శ్యామ్‌రావు, అనిల్, బాలాజీ, నిఖిల్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేయాలి

మల్కాజిగిరి, జనవరి 25: కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేయాలని మచ్చ బొల్లరం డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్ సూచించారు. గురువారం హైదరాబాద్ ఎల్డ్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశానికి కార్పొరేటర్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం, రాజసింహరెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client, **Mrs.P.Muktika rep by General Power of Attorney holder Mr. P.Vikram,** this notice is hereby given to the general public that my client is the owner of the property being Flat No.301, in Second Floor of 'Sri Krishna Arcade' on M.No.29-1420/18/1/301, (PTI No.1170768043) on Plot No.18 & 19, in Sy.No.312 with a built up area of 560 Sq.Fts,(including all common areas, corridor, balconies, staircase and two wheeler parking) Undivided Share of Land admeasuring 22.20 Sq.Yds, out of total land as 600.00 Sq.Yds, situated at Kakateeya Nagar, Neredmet within the limits of GHMC Malkajgiri Circle and Mandal, Medchal - Malkajgiri District having acquired the same vide a Registered Gift Deed bearing Doc.No.3374 of 2023 dated 11-05-2023 from her mother Mrs.Sapna Sharma.It is informed that my client, has lost/misplaced the original link documents of the property i.e Registered Sale Deed bearing document No.3351 of 2002 dated 03-07-2001 in favour of Mr.A.Yadaiah and Registered Certificate of Sale bearing Doc. No.3122 of 2007 dated 26-04-2007 in favour of Mrs. Y.Kameswari and are not available in original with my client.

It is further informed that, any person who has found or who finds the above mentioned Title deed, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within **10 days** from the date of publication of this notice with relevant documents in support of their claim.

**Sd/- K. Ramratan Reddy, Advocate,**
#A 4/B, Ground Floor, Vikrampuri Colony,
Secunderabad-500009. Cell: 9390399911
Email:K3r.advocate@gmail.com







సమావేశంలో మాట్లాడుతున్న నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

## వంద శాతం పన్నులు వసూలు చేయాలి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 25: వంద శాతం పన్నులు వసూలు చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో పన్నుల వసూళ్లపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్‌లు 100 శాతం వసూలు చేయలని సూచించారు. మున్సిపల్ పరిధిలో నిర్మాణాలు పూర్తి చేసిన ఇండ్లకు ఇంటి నంబర్లు కేటాయించి ఆదాయాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రాజేందర్‌కుమార్, మేనేజర్ కే.చంద్రశేఖర్, అధికారులు రాంరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్‌కు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

యువత డ్రగ్స్‌కు బానిసలుగా మారి తమ ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ భాస్కర్ సూచించారు. మండల పరిధి అంకుషాపూర్‌లోని ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాలలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు ఎం.మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, ఎస్సైలు జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – ఘట్‌కేసర్ రూరల్, జనవరి 25



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రతిజ్ఞ

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఆయుధం

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కే ఆయుధమని అధికారులు అన్నారు. మేడ్చల్, మల్కాజిగిరి,ఉప్పల్ నియోజకవర్గాల్లో ఓటరు దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అవగాహనా ర్యాలీలు నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని, విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. – మేడ్చల్ జోన్ బృందం, జనవరి 25

## ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు

మల్కాజిగిరి, జనవరి 25: రైల్వే గేట్ వద్ద ప్రజలు ఇబ్బందులు పడకుండా ఆర్‌యూబీని నిర్మిస్తామని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ సునీతరాము యాదవ్ అన్నారు. గురువారం గౌతంనగర్ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యూబీని నిర్మానానికి వచ్చే బడ్జెట్‌లో ఆమోదించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ పత్రాలను కార్పొరేటర్ విడుదల చేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖరెడ్డి చొరవతో ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము యాదవ్, నర్సింగరావు, సిద్ధిరాములు, బాచి, మల్లేశ్‌యాదవ్, శ్రీను, నందు, నగేశ్ గౌడ్ పాల్గొన్నారు.

## సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం..

చర్లపల్లి, కాప్రా, జనవరి 25: కాప్రా డివిజన్ పరిధిలోని సిల్వర్ క్రెస్ట్ కాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం బీఆర్‌ఎస్ నాయకులు పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకుడు బైరి నవీన్‌గౌడ్ మాట్లాడుతూ.. పలు కాలనీల్లో పర్యటించి సమస్యలను గుర్తిస్తున్నామని, కాలనీలో జనప్రియ రియల్ ఎస్టేట్ సంస్థ మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రజిత, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి



రామంతాపూర్, జనవరి 25: హబ్సిగూడ డివిజన్ పరిధిలోని పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరుతూ గురువారం డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కలిసి వివరించారు. ఎస్‌ఎన్‌డీపీ, ఇప్పటికే ప్రారంభించిన పనులు పూర్తి చేయాలని, మంజూరైన కొత్త పనులు ప్రారంభించలేదని ఆమె కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ జేతూరామ్ నాయక్

## అక్రమ నిర్మాణాలు ఉపేక్షించేది లేదు..

శామీర్‌పేట, జనవరి 25: ప్రభుత్వ భూముల్లో ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేదిలేదని తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ జేతూరామ్ నాయక్ హెచ్చరించారు. తూంకుంట మున్సిపాలిటీలో గురువారం టీఎస్ బీపాస్ (డిమాలిషన్ స్క్వాడ్ బృందం)డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ టీమ్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వెలిసిన అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకొనేందుకు సంబంధిత శాఖలతో కలిసి సంయుక్తంగా సమావేశం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, పోలీసు, అగ్నిమాపక, ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంట కాల్వల నిర్వహణకు సిబ్బందిని ఇవ్వండి

శామీర్‌పేట, జనవరి 25: పంట కాల్వల నిర్వహణకు సిబ్బందిని ఏర్పాటు చేసి రైతుల సమస్యలకు పరిష్కారం చూపాలని అలియాబాద్ గ్రామ సర్పంచ్ కుమార్‌యాదవ్, రైతులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ సత్యనారాయణకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. కాలువల నిర్వహణకు సిబ్బంది లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కోరారు.

## కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి

మల్కాజిగిరి, జనవరి 25: జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ గురువారం గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోజ్‌ను కలిసి కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందు కౌన్సిల్ సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారి అదృశ్యం

జవహర్‌నగర్, జనవరి 25: రియల్ ఎస్టేట్ వ్యాపారి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం.. దమ్మాయిగూడలో మంతపురి శ్రీనివాస్‌గౌడ్ స్థానికంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ భార్య శ్యామల, ఇద్దరు కుమారులతో కలిసి అద్దె ఇంట్లో జీవనం సాగించేవాడు. ఈనెల 24న పని కోసమని ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. శ్రీనివాస్‌గౌడ్(38) ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాసవి అన్నపూర్ణ సేవలు అభినందనీయం

జవహర్‌నగర్, జనవరి 25: వాసవి అన్నపూర్ణ సేవలు అభినందనీయమని శ్రీ వాసవీ అన్నపూర్ణ సేవా సమితి కమిటీ అధ్యక్షుడు నంగునూరి అశోక్ అన్నారు. శుక్రవారం జవహర్‌నగర్ అభయాంజనేయస్వామి ఆవరణలో పౌర్ణమిని పురస్కరించుకొని అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.




